# STU

# రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆం.ప్ర.

రిజిష్టర్ నెం. 82/1963 (ప్రభుత్వ గుర్తింపు నెం. 1890 తేది. 9-6- 1947, Permanent Member of A.P. Civil Services Joint Staff Council and J.A.C.

ఆఫీసు అడ్రసు : డోర్ నెం. 14-13-11, కుటుంబరావు వీధి, హనుమాన్‌పేట-విజయవాడ -3. ఫోన్ : 0866-2578959

## డి.యస్.సి. 2014 ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు

రెండు వసంతాల సుదీర్ఘ నిరీక్షణానంతరం ఎట్టకేలకు ఉపాధ్యాయ వృత్తిలోనికి ప్రవేశిస్తున్న నూతన ఉపాధ్యాయ మిత్రులకు రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆం.ప్ర. (STUAP)పక్షాన స్వాగతం-సుస్వాగతం. అభినందనలు, శుభాకాంక్షలు. కార్పోరేట్ కంబద హస్తాల్లో చిక్కుకున్న ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడానికి, పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కట్టుబడి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెస్తారని ఆశిస్తున్నాం. ఇందుకు యస్.టి.యు. ముందుండి మీతో భుజం, భుజం కలుపుతూ ప్రభుత్వ విద్యారంగం విరాజిల్లటానికి తనవంతు కృషి సల్పుతుంది.

## 70 వసంతాల ఉద్యమం - యస్.టి.యు. సొంతం

1. స్వాతంత్ర్యానికి పూర్వమే 9 జూన్ 1947న ఆవిర్భవించి నిజాంప్రభుత్వంచే గుర్తించబడి ఉజ్వల చరిత్ర ఉద్యమాల నేపధ్యం కలిగి 70 వసంతాలు పూర్తిచేసుకున్న ఉపాధ్యాయ సంఘం. యస్.టి.యు. నిరవధిక పోరాటాలతో 1959లోనే మొదటి వేతన స్కేళ్ళు సాధించబడ్డాయి.
2. యస్.టి.యు. కృషి ఫలితంగానే ఎయిడెడ్, పంచాయితీ టీచర్లకు1961 లోనే పెన్షన్, ఫ్యామిలి పెన్షన్, గ్రాట్యూటీలు వర్తింపచేయ బడ్డాయి.
3. యస్.టి.యు. నిరంతర పోరాటాల ఫలితంగా1982 నుండి రీగ్రూపింగ్ స్కేళ్ళు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళు, 1992 నుండి గ్రేడ్-2 హెచ్.యం. హోదా సాధించబడ్డాయి.
4. యస్.టి.యు. మహిళా చైతన్య సదస్సు, హైదరాబాద్ నందు అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబునాయుడు గారిచే ప్రకటించబడి మహిళలకు 5 అదనపు సెలవులు మంజూరు చేయించిన ఘనత యస్.టి.యు.దే.
5. 1963 నుండి యస్.టి.యు. ఏ.పి. సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ వ్యవస్థాపక మరియు శాశ్వత సభ్యత్వంగల ఉపాధ్యాయ సంఘం. యస్.టి.యు.
6. ఎ.ఐ.యస్.టి.ఎఫ్‌లో సభ్యత్వం కలిగి జాతీయస్థాయి ఉపాధ్యాయ ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ విద్యారంగ పరిరక్షణ ఉపాధ్యాయ సంక్షేమంకోసం కృషి చేస్తున్న సంఘం.
7. మాజీ యం.ఎల్.సీలు కీ.శే. వీణా విజయరామరాజు, కీ.శే. వి.పి. రాఘవాచారి, కీ.శే. శ్యామ సుందరరావు, కీ.శే. పి. శ్రీరామమూర్తి లాంటి ఉద్యమపితామహుల సారధ్యంలో నడిచి వారి వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఘనచరిత్ర గల ఉపాధ్యాయ సంఘం.యస్.టి.యు.

## యస్.టి.యు. పోరాటఫలితమే అప్రెంట్రీస్ విధాన రద్దు :

1. మహోన్నతమైన ఉపాధ్యాయ వృత్తిని అగౌరవ పరుస్తూ కేవలం రూ. 398/- గౌరవ వేతనంతో ఉపాధ్యాయులను వెట్టిచారికీ చేయిస్తుంటే పోరాటమే ఊపిరిగా యస్.టి.యు. ఉద్యమించి స్పెషల్ టీచర్ల వ్యవస్థ రద్దుకు క్రియాశీలకంగా కృషి చేసింది. కాని 1994 నుండి రాష్ట్రప్రభుత్వం తిరిగి అప్రెంటీస్ విధానాన్ని ఏర్పరచింది. అప్రెంటీస్ రద్దుకై 1995 నుండి యస్.టి.యు. వివిధరూపాల్లో ఉద్యమించింది. ఉద్యమ పరాకాష్టగా 2 సెప్టెంబర్ 2011న అప్పటి గౌరవ ముఖ్యమంత్రిగారికి లక్ష వినతి పత్రాలు సమర్పించి ఉపాధ్యాయ ఆత్మగౌరవమే ధ్యేయంగా వెట్టిచాకిరి విధానాన్ని సమూలంగా నిర్మూలించేందుకు 3 సెప్టెంబర్ 2011న ఇందిరాపార్కు హైదరాబాద్ నందు మన యస్.టి.యు. రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ కత్తినరసింహారెడ్డి గారి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు ఉద్యమ తీవ్రతను గమనించి 5 సెప్టెంబర్ 2011 న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భమున నాటి గౌరవ ముఖ్యమంత్రి యన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారు స్పందించి అప్పటి మాధ్యమిక విద్యాశాఖామాత్యులు శ్రీ కె. పార్థసారధిగారిని దీక్షా శిబిరానికి పంపించి దీక్షా శిబిరంలోనే అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించి దీక్షను విరమింపచేసారు. దీనిఫలితంగా 18 సంవత్సరాల ఉపాధ్యాయుల బానిసవ్యవస్థకు ప్రతిరూపమైన వెట్టిచాకిరిని నిర్మూలించిన ఘనత యస్.టి.యు. సొంతం. ఉద్యమఫలితంగా డి.యస్.సి. 2012 నుండి రెగ్యులర్ వేతనాలతో నియామకాలు జరిగాయి.



ది. 5-9-2011న అప్రెంటీస్ వ్యవస్థ రద్దు ప్రకటన చేస్తున్న మాధ్యమిక విద్యాశాఖా మంత్రి గౌ।। శ్రీ కె. పార్థసారధి గారు



ది. 2-9-2011న సచివాలయము నందు గౌ।। ముఖ్యమంత్రి గారికి అప్రెంటీస్ రద్దు కొరకు లక్ష వినతి పత్రాలు సమర్పిస్తున్న S.T.U. నాయకులు

## నూతన ఉపాధ్యాయులకు మార్గదర్శకాలు

**యస్.జి.టి. కేడర్లకు ప్రారంభవేతనం రూ. 21,230/- + డి.ఎ.- 12.052% + H.R.A. 12% or 14.5 or 20% or 30%**

**స్కూల్ అసిస్టెంట్ కేడర్ల ప్రారంభవేతనం రూ. 28,940/- + డి.ఎ.- 12.052% + H.R.A. 12% or 14.5 or 20% or 30%**

1. డి.యస్.సి. సెలక్షన్‌లో మెరిట్ కమ్ రోస్టర్ ప్రకారం సీనియారిటీ నిర్ణయించబడును.
2. పాఠశాల విధుల్లో చేరేముందు విద్యార్హతల అన్ని ధృవపత్రాలు, కులధృవీకరణ పత్రాలు సంబంధిత హెచ్.యం./యం.ఈ.ఓ. లకు విధిగా సమర్పించాలి.
3. సేవాపుస్తకమును యం.ఈ.ఓ./హెచ్.యం. గారిచే ప్రారంభించుకొనవలెను. ఇందులో మీ విద్యార్హతలు, గ్రామము, మండలం, జిల్లా పుట్టినతేది, పుట్టుమచ్చలు మరియు నియామక ఉత్తర్వుల్లోని మెరిట్ ర్యాంక్, హాల్ టికెట్ నెం, అపాయింటింగ్ అథారిటి ప్రొసీడింగ్ నెం. పాఠశాలల్లో చేరిన తేది, సమయము, ఎటువంటి దోషములు లేకుండా నమోదు చేయించుకోవాలి.
4. నెలవారీ జీతబత్యములు పొందుటకుగాను ఎంప్లాయి ట్రెజరీ ఐడి నెం. ఎలాట్‌మెంట్ కొరకు STO గారి ద్వారా డి.టి.ఓ. గారికి ప్రతిపాదనలు పంపుకొనవలెను.
   1) డిపార్టుమెంట్ కోడ్ : 065, స్కూల్ ఎడ్యుకేషన్,
   2) సెక్టర్ కోడ్ విత్ డిస్క్రిప్షన్స్ : 01- స్టేట్ గవర్నమెంట్, 04- జిల్లా పరిషత్, 05- మండల పరిషత్, 08- మున్సిపాలిటి
   3) కేటగిరి: యన్.జీవోగా గుర్తించించి యంప్లాయి ట్రెజరి ఐడి కొరకు దరఖాస్తు చేసుకోవాలి.
5. సర్వీస్ రెగ్యులైజేషన్ కొరకు ఉపయోగపడే అటిస్టేషన్ (3 సెట్లు) ఫారాలు సంబంధిత హెచ్.యం./యం.ఈ.ఓ.ద్వారా డి.ఈ.ఓ కి సమర్పించాలి.
6. నూతన పెన్షన్ విధానంలో భాగంగా ఉద్యోగంలో చేరిన వెంటనే PRAN (Perminent Retairment Account No.) పొందుటకు హెచ్.ఎమ్/ఎం.ఈ.ఓ.ల వారిద్వారా S1 పారాలు, 3 సెట్లు సంబంధిత కార్వే కన్సల్టెన్సీ, విశాఖపట్నం/హైదరాబాద్ వారికి పంపుకోవాలి.
7. ప్రతి నెల జీతంలో Pay + DA మొత్తంలో 10% మినహాయింపు చేయబడును. అంతేమొత్తం ప్రభుత్వం నుండి మీ ప్రాన్ నెంబరుకు జమచేయబడును.
8. మొదటి నెల జీతము నుండి విధిగా APGLI మినహాయింపు చేయించుకొని సంబంధిత దరఖాస్తును యం.ఈ.ఓ/హెచ్.యం. ద్వారా బాండుకొరకు APGLI జిల్లా కార్యాలయమునకు పంపుకోవాలి.
9. SGT కేడర్ వారు రూ. 30/- SA కేడర్ వారు రూ. 60/- GIS ను జీతము నుండి మినహాయింపు చేసుకోవాలి.
10. ప్రతి నెల జీతము నుండి EHS (Employe Health Scheme) ప్రీమియంను SGT కేడర్, SA కేడర్ వారు తప్పనిసరిగా ప్రస్తుతం రూ. 90/-లు మినహాయింపు చేసుకొని యం.ఈ.ఓ./హెచ్.యం.ల ద్వారా హెల్త్‌కార్డులు పొందుటకు ప్రతిపాదనలు పంపుకోవాలి.
11. ప్రతి నెల జీతం నుండి వృత్తిపన్ను SGT&SA కేడర్ వారు ప్రస్తుతం రూ. 200/- మినహాయింప బడుతుంది.
12. ప్రతి సంవత్సరం కాలెండర్ సంవత్సరం (జనవరి-డిశెంబర్)లో ప్రతి పురుష ఉపాధ్యాయులు 15 సాధారణ సెలవులు, 7 ప్రత్యేక సెలవులను 5 ఆప్షనల్ సెలవులను వినియోగించుకోవచ్చు. మహిళా ఉపాధ్యాయినిలు పై సెలవులతో పాటు అదనంగా 5 ప్రత్యేక సెలవులను వినియోగించుకోవచ్చు.

**బాధ్యతల నిర్వహణలో ముందుందాం....! ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుదాం...!**

యస్.టి.యు. వెబ్‌సైట్ : **www.stuap.org**, **e-mail : stuap.2011@gmail.com**

ప్రభుత్వ ఉత్తర్వులు, విద్యారంగ సమాచారం కొరకు - సంఘ అధికార మాసపత్రిక

**ఉపాధ్యాయవాణి** చదవండి, సంవత్సరం చందా రూ. 150/- 5 సంవత్సరాలకు రూ. 650/-

**వాణి అడ్రస్ : డోర్ నెం. 14-13-11, కుటుంబరావు వీధి, హనుమాన్‌పేట-విజయవాడ -3. ఫోన్ : 0866-2578959**

ఇతర సర్వీసు, సమస్యలకై యస్.టి.యు. జిల్లా మండల నాయకులను సంప్రదించండి

*రండి...యస్.టి.యు.లో సభ్యులుగా చేరండి.*

**ఉద్యమాభినందనలతో......**

**కత్తినరసింహారెడ్డి**
అధ్యక్షులు
**9440585031**

**సి.హెచ్. జోసఫ్ సుధీర్‌బాబు**
ప్రధానకార్యదర్శి
**9849504011**